14–04–2020

అమరావతి

## కలెక్టర్లు,  ఎస్పీలతో సీఎం శ్రీ వైయస్.జగన్ వీడియో కాన్ఫరెన్స్

- అమరావతి: కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం శ్రీ వైయస్.జగన్ వీడియో కాన్ఫరెన్స్
- కోవిడ్‌నివారణా చర్యలు, రైతులను ఆదుకునే చర్యలు, రేషన్ పంపిణీ తదితర అంశాలపై కలెక్టర్లకు మార్గదర్శకాలు.
- ఎక్కడా రద్దీ లేకుండా, జనం గుమిగూడకుండా చర్యలు
- రద్దీని తగ్గించాలంటే.. ప్రతిరోజూ నిత్యావసరాలను అందుబాటులో ఉంచాలి:
- జోన్లలోకూడా రోజూ నిత్యావసరాలను అందుబాటులో ఉంచడం వల్ల జనం గుమిగూడకుండా చూసుకోవచ్చు. లేకపోతే రద్దీ ఉండి మళ్లీ లాక్‌డౌన్ ఉద్దేశాలు నెరవేరవు:
- జనం గుమిగూడకుండా ఏం చేయాలన్నదానిపై ఆలోచనలు చేయాలి:
- మనం ఇచ్చిన పరిమిత సమయంలోనే భౌతిక దూరం పాటిస్తూ, మార్కెట్లను, బజార్లను వికేంద్రీకరిస్తూ, ఆంక్షలను అమలు చేస్తూ రోజూ నిత్యావసరాలను సరఫరాచేయండి:
- ప్రజల మూవ్‌మెంట్‌ను తగ్గిస్తూ.. వారికి అందుబాటులో అన్నీ ఉండేలా చేయాలి:
- అలాగే హాట్‌స్పాట్లుగా గుర్తించిన ప్రాంతాల్లో హోండెలివరీ లాంటి మార్గాలను ఎంచుకుంటే మంచింది:
- హాట్‌స్పాట్లలో ప్రజల మూవ్ మెంట్ తగ్గించేలా, ప్రతిరోజూ నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచేలా, ప్రజలకు అత్యంత సమీపంలో  నిత్యావసరాలు ఉండేలా చూడండి:
- వీలైతే డోర్  డెలివరీ లాంటి మార్గాలపై ఆలోచన చేయండి:

### క్వారంటైన్‌లో ఉన్న వారికి మంచి సదుపాయాలు

- పాజిటివ్ కేసులకు సంబంధించి నెగెటివ్‌గా తేలిన ప్రైమరీ, సెకండరీ కాంటాక్ట్స్ క్వారంటైన్‌లో ఉన్నారు:

- వీరి విషయంలో నిర్దేశించుకున్న  వైద్యవిధాన ప్రక్రియను పూర్తిచేసి, ఇళ్లకు పంపించేటప్పుడు పూర్తి ప్రోటోకాల్ పాటించాలి:
- ఒకటికి రెండు సార్లు పరీక్షలు చేసి నెగెటివ్ వస్తే వారిని ఇళ్లకు పంపించాలి:
- ఇళ్లకు వెళ్లిన తర్వాత వారిని జాగ్రత్తగా ఉండమని చెప్పండి:
- ఇలా ఇళ్లకు వెళ్లిన వారికి పౌష్టిక ఆహారం తీసుకునేలా మంచి సలహాలు సూచనలు ఇవ్వండి:
- మంచి పౌష్టికాహారం కోసం వారికి ఆర్థిక సహాయం కూడా చేయండి:
- అలాగే క్వారంటైన్ సెంటర్లలో మంచి సదుపాయాలను పెట్టగలిగితే.. ప్రజలెవ్వరూ కూడా ఇంటికి వెళ్లిపోవాలన్న ఆలోచన చేయరు:
- బాత్‌రూమ్స్, బెడ్లు, దుప్పట్లు, మంచి భోజనం.. ఇవన్నీకూడా చేయగలిగితే.. ఇంటికన్నా క్వారంటైనే మంచిదన్న ఆలోచన వారికి వస్తుంది:
- క్వారంటైన్ సెంటర్లలో నాణ్యతమైన సేవలు, సదుపాయాలు అందుబాటులో ఉండాలి:
- అలాగే జిల్లాల్లో ఉన్న షెల్టర్లు జోన్ల అన్నింటికీ కూడా ఒక రెసిడెంట్ ఆఫీసర్‌ను పెట్టాలి:
- ప్రతిరోజూ కూడా భోజనం, మెనూ మార్చారా? లేదా? బాత్‌రూమ్స్ పరిశుభ్రంగా ఉన్నాయా? లేవా? పారిశుద్ధ్యం సరిగ్గా ఉందా? లేదా? అన్నదానిపై ప్రతిరోజూ ఫీడ్ బ్యాక్ తెప్పించుకోవాలి:

## పేషెంట్ కేర్ మేనేజ్ మెంట్ చాలా ముఖ్యం

- కుటుంబ సర్వే ద్వారా జలుబు, దగ్గు, గొంతునొప్పి, జ్వరం, సహా బీపీ, సుగర్, ఆస్తమా లాంటి లక్షణాలు ఉన్నవారందరికీ పరీక్షలు చేయించాలి:
- మెడికల్ ఆఫీసర్ నిర్థారించిన వారే కాకుండా, అందరికీ పరీక్షలు చేయించాలి:
- ఒకవేళ కరోనా సోకితే.. .ఈ హైరిస్క్ ఉన్న వారిపై ప్రభావం చూపుతుంది కాబట్టి అందరికీ పరీక్షలు చేయించాలి:

- కరోనా ఎవరికి వచ్చింది? వారి వయస్సు ఎంత? వారు ఇప్పటికే ఏ వ్యాధులతో బాధపడుతున్నారు? అన్నదాన్ని గుర్తించి.. వెంటనే వారికి అత్యుత్తమ వైద్యం అందించాలి:
- హైరిస్కుగా ఉన్న కేసులను గుర్తించి వారిని పూర్తిస్థాయిలో ఉత్తమ వైద్యం అందించాలి:
- వారిని వెంటనే కోవిడ్ క్రిటికల్ కేర్ ఆస్పత్రులకు తరలించి మంచి వైద్యం ఇస్తే... మరణాలను అరికట్టగలం:

## ప్రతి ఆస్పత్రిలో కూడా ఐసోలేషన్ సదుపాయం ఉండాలి

- ఎవరైనా పేషెంట్ వస్తే... అతనికి కరోనా ఉందా? లేదా? అన్నది ఎవ్వరికీ తెలియదు:
- అలాంటి పరిస్థితుల్లో పేషెంట్‌ను తిరిగి పంపే ప్రసక్తి ఉండకూడదు:
- వచ్చే ప్రతి పేషెంట్‌ను కోవిడ్ కేసే అనుకుని ఆమేరకు వైద్యులు, సిబ్బంది, జాగ్రత్తలు తీసుకుని... వైద్యం అందించాలి:
- తర్వాత కోవిడ్ పరీక్షలు చేస్తే.. నెగెటివ్‌గా వస్తే.. చికిత్సను అక్కడే అందించడానికి వీలుంటుంది:
- అలాగే పాజిటివ్ వస్తే.. కోవిడ్ ఆస్పత్రికి తరలించడానికి అవకాశం ఉంటుంది:
- అలాగే కోవిడ్ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలను కూడా బాగా డెవలప్ చేయాలి:
- వైద్యులకు, సిబ్బందికి మాస్క్‌లు, పీపీఈలు నిరంతరం అందుబాటులో ఉండాలి:
- ఏప్రిల్ 16 నుంచి రేషన్ పంపిణీ సందర్భంగా చర్యలు
- ఏ మనిషి కూడా పస్తు ఉండే పరిస్థితి రాకూడదు
- రేషన్ దుకాణాల కౌంటర్లను పెంచుతున్నాం: సీఎం
- ఒకే దుకాణం పరిధిలో రెండు మూడు కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నాం:
- అంతేకాకుండా ప్రజలు గుమిగూడకుండా ముందే టోకెన్లు ఇస్తున్నాం:
- ఎవరు ఏ రోజు రేషన్‌కోసం రావాలో, ఏ కౌంటర్ వద్దకు రావాలో స్లిప్పులో పేర్కొన్నాం:
- కౌంటర్ వద్ద కూడా భౌతిక దూరం పాటించేలా చర్యలు:
- గత రేషన్ సమయంలో గుర్తించిన అంశాల ఆధారంగా ఈసారి మరింత జాగ్రత్తగా చర్యలు::

- ఎవరికి కార్డు లేకపోయినా అర్హతలు గ్రామ, వార్డు సచివాలయాల్లో పెట్టాం:
- అర్హత ఉంటే.. ఎలా దరఖాచేయాలో పెట్టాం:
- వచ్చే వారం పదిరోజుల్లో వారి దరఖాస్తులు పరిశీలనచేసి కార్డులు మంజూరుచేయండి:
- ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ:
- ఇలాంటి సమయంలో ఆహారంలేని పరిస్థితి ఉండకూడదు కాబట్టి.. ఎవరు రేషన్ అడిగినా ఇవ్వండి:
- ఏ మనిషి కూడా పస్తు ఉండే పరిస్థితి రాకూడదు:
- గతంలో ప్రకటించిన విధంగా కరోనా సహాయం కింద రేషన్ తీసుకున్న ప్రతి ఒక్కరికీ కూడా రూ.1000లు ఇవ్వండి:
- ఇన్‌స్పెక్షన్ లాంటి అంశాలకు ఇప్పుడు జోలికిపోవద్దు.. తర్వాత పరిశీలన చేసుకోవచ్చు:
- పాత రేషన్ కార్డు ఉన్నా, బియ్యం తీసుకున్నా... సరే.. వెంటనే వారి అభ్యర్థనను పరిగణలోకి తీసుకుని రూ.1000లు ఇవ్వండి-ఎవ్వరూ కూడా పస్తు ఉండే పరిస్థితి ఉండకూడదు:

**ధాన్యం కొనుగోళ్లుపై...**

- ధాన్యం కొనుగోళ్లు గ్రామస్థాయిలో చేస్తున్నాం:
- అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు బాధ్యతలు అప్పగించాం:
- మొదటిసారి ఫాంగేట్ పద్ధతిలో ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నాం:
- తెలంగాణనుంచి ధాన్యంకూడా రాష్ట్రంలో రాకుండా నిలిపేశాం:
- మద్దతు ధర కన్నా తక్కువ ఖరీదుకు ధాన్యం కొనుగోలు చేసే పరిస్థితి రాకుండా ఈ చర్యలన్నీ తీసుకున్నాం:
- సరిహద్దులనుంచి ధాన్యం రాష్ట్రంలోకి రాకుండా చూసుకోవాలని సంబంధిత కలెక్టర్లను ఆదేశిస్తున్నా:
- కొనుగోళ్లు సవ్యంగా ç జరుగుతున్నాయా? లేవా? అన్నది చూసుకోండి:
- ఏ సమస్య ఉన్నా.. వెంటనే సీఎం కార్యాలయం దృష్టికి తీసుకురండి:
- వెంటనే దాన్ని పరిష్కరించడానికి ప్రయత్నాలు చేస్తాం:

**వ్యవసాయంపై...**

- మార్కెటింగ్‌కు సంబంధించి కొన్ని వినూత్న ఆలోచనలు చేస్తున్నాం:
- ఈ సమయంలో వ్యవసాయం అన్నదాన్ని మనం కాపాడుకోగలిగితే, రైతు అనేవాడిని మనం ఇబ్బంది పడకుండా చూసుకోగలిగితే.. 60శాతం ఆర్థిక వ్యవస్థను మనం నిలబెట్టుకోగలుగుతాం:
- వ్యవసాయం అన్నది పూర్తిగా ధ్యాసపెట్టాల్సిన అంశం:
- గ్రామ స్థాయినుంచి మార్కెట్ ఇంటెలిజెన్స్ రావాలి:
- గ్రామంలో రైతులు ఏమైనా ఇబ్బందులు పడితే.. వెంటనే ఆసమాచారం రావాలి:
- అగ్రికల్చర్ అసిస్టెంట్ తనకు ఇచ్చిన ట్యాబ్ ద్వారా ఈసమాచారాన్ని నివేదించాలి:
- ఈ సమాచారం పైస్థాయిలో ఉన్నవారికే కాకుండా జిల్లా కలెక్టర్లకూ రావాలి:
- రైతు ఎక్కడ ఇబ్బంది పడుతున్నాడు? ఏ పంటకు తక్కువ ధర వస్తుంది? ఎక్కడ ఇబ్బందులు వస్తున్నాయన్నదానిపై కలెక్టర్లకు సమాచారం రావాలి:
- దీని ఆధారంగా మార్కెటింగ్‌శాఖ అధికారులతో మాట్లాడాలి:
- మన రాష్ట్రంలో ఉన్న వ్యవసాయ ఉత్పత్తులు పెద్ద ఎత్తున ఇతర రాష్ట్రాలకు వెళ్తాయి:
- కాని కరోనా నేపథ్యంలో ఇతర రాష్ట్రాల్లో మార్కెట్లు నడవడంలేదు:
- రవాణాకూడా జరగడంలేదు:
- మధ్యలో ఆపేస్తారనే భయంతో లారీల రవాణా నడవడంలేదు:
- ఈ సమస్యలపైన రోజూ ఉన్నతాధికారులు దృష్టిపెడుతున్నారు:
- కలెక్టర్లుకూడా ఈసమస్యల పరిష్కారానికి దృష్టిపెట్టాలి:
- మార్కెటింగ్ అధికారులతో మాట్లాడాలి:
- రవాణాకూడా అందుబాటులోకి తీసుకురావాలి:
- బయట మార్కెట్లకు పంపించడమే కాదు, స్థానిక మార్కెట్లపైన కూడా దృష్టిపెట్టాలి:

- స్వయం సహాయక సంఘాలు, రైతు బజార్ల, వార్డులు స్థాయి, గ్రామస్థాయిల వరకూ అరటిని పంపుతున్నాం:
- మనకు వచ్చే రేటుకే ప్రజలకు అమ్ముతున్నాం:
- రైతుకు మంచి జరిగితే చాలు అని అనుకుంటున్నాం:
- చివరకు ఈ ఆలోచన వెయస్సార్ జనతా బజార్లకు దారితీస్తుంది:
- వచ్చే ఏడాదిలోగా ఈ బజార్లకు రూపకల్పన చేస్తున్నాం:
- కరోనా విపత్తు కారణంగా మనం తీసుకునే చర్యల రూపంలో వైయస్సార్ జనతాబజార్లకు బీజం వేస్తున్నాం:
- ఏ రైతు కూడా ఇబ్బంది పడుతున్నా.. మార్కెటింగ్ అవకాశాలు కల్పించి, రవాణాను అందుబాటులోకి తీసుకురావడంపై కలెక్టర్లు దృష్టిపెట్టాలి:
- రెండోవైపున రైతులు అవస్తలు పడకుండా చర్యలు తీసుకోవాలి:
- భౌతిక దూరం పాటించేలా వారిలో చైతన్యంకలిగించి... ఆమేరకు వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగేలా చూడాలి:
- కరోనా నివారణా చర్యలు పాటిస్తూ.. కార్యకలాపాలు ఎలా చేపట్టాలన్నదానిపై రైతులకు అవగాహన, చైతన్యం కలిగించాలి:

**ఆక్వా ఉత్పత్తులపై...**

- అలాగే ఆక్వా ఉత్పత్తులకు సంబంధించి కూడా గడచిన కొన్ని రోజులు గట్టి చర్యలు తీసుకున్నాం:
- ఆయా ప్రాంతాల్లో ఉన్న కలెక్టర్లు పూర్తి బాధ్యత తీసుకోవాలి:
- ఆక్వా రైతులకు మేలు చేయాలి:
- ప్రాసెసింగ్ ప్లాంట్లు పనిచేసేలా, ఎగుమతులు జరిగేలా చూడాలి:
- ఎంపెడా నిర్దేశించిన రేట్లకు కొనుగోలు చేసేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి:

- అలాగే చేపల దాణా రేట్లను విపరీతంగా పెంచుతున్నారన్న ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో... వాటి రేట్లు కూడా పెరగకుండా చర్యలు తీసుకోవాలి:
- ఇంతకుముందు ఏ రేట్లు అయితే ఉన్నాయో.. అవే రేట్లకు అమ్మాలి-కలెక్టర్లు దీనిపై పర్యవేక్షణ చేయాలి:
- సీడు, ఫీడ్‌పై ఆర్డినెన్స్ ను తీసుకు రావాలని సీఎం ఆదేశం-పూర్తి బాధ్యత తీసుకోవాలి:
- అప్పుడే ఆక్వా రంగంలో స్థిరీకరణ ఉంటుంది:
- ఆక్వా అసిస్టెంట్ నుంచి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకోండి:
- గ్రామాలు, పట్టణాల్లో పారిశుద్ధ్యంపై దృష్టిపెట్టండి-నిరంతరం ఇది జరగాల్సిన అవసరం ఉంది
- మన చుట్టుపక్కల ప్రాంతాలు బాగుంటేనే ఏ వైరస్ అయినా, బాక్టీరియా అయినా ప్రబలకుండా ఉంటుంది
- రైతు భరోసాకేంద్రాలు, విలేజ్ క్లినిక్కులు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతాంశాలు, వీటిపై కలెక్టర్లు దృష్టిపెట్టాలి
- ఆర్బీకేలు జూన్ నుంచి పనిచేయాలి, 2021 మార్చి నాటికి ఇవి పూర్తికావాలి

## నిత్యావసర వస్తువు ధరలపై నియంత్రణ

- నిత్యావసర వస్తువుల ధరలపై కలెక్టర్లు పర్యవేక్షణ చేయాలి: సీఎం
- ప్రతి దుకాణం వద్ద ప్రకటించిన ధరలను బోర్డుల్లో ప్రదర్శించాలి
- ఇది చేయకపోతే.. కలెక్టర్లదే తప్పు అవుతుంది
- రెండు రోజులకు ఒకసారి నిత్యావసర వస్తువుల ధరలను ప్రకటించాలి, ప్రచారం చేయాలి
- ఎవరైనా అధిక ధరకు అమ్మితే వెంటనే కేసులు పెట్టి, జైల్లో పెట్టాలి-కలెక్టర్లు,  ఎస్పీలు బాధ్యత తీసుకోవాలి
- నిత్యావసర వస్తువుల ధరలు పూర్తిగా కంట్రోల్‌లో ఉండాలి
- మే 15 కల్లా రైతు భరోసాకు సిద్ధం కావాలి
- ఎవరైనా మిగిలిపోతే.. వారు ఎలా దరఖాస్తు చేసుకోవాలన్న దానిపై ప్రొసీజర్‌ను మళ్లీ గ్రామ సచివాలయాలకు పంపండి...

- అర్హతలను, ఎవరెవరికి దరఖాస్తుచేయాలో సమాచారాన్ని అందుబాటులో ఉంచండి
- ఇళ్లపట్టాలకోసం తీసుకున్న ప్రతి ఎకరా కూడా కన్సెంట్‌తోనే, వారికి ఇవ్వాల్సిన డబ్బు ఇచ్చిన తర్వాతనే తీసుకున్నామని చెప్పడానికి గర్వపడుతున్నా
- పొజిషన్‌లోకి తీసుకోవాల్సిన భూమిని వెంటనే ధ్యాసపెట్టి కంప్లీట్ చేయాల్సిందిగా కోరుతున్నాం
- అన్నీ అనుకున్నట్టుగా జరిగితే మేలో దీనికి సంబంధించి పంపిణీకి చర్యలు తీసుకుందాం...
- లే అవుట్ డెవలప్‌మెంట్.. సహా చేయాల్సిన కార్యక్రమాలన్నీ పూర్తిచేయాలి

**తల్లుల అక్కౌంట్లోకే ఫీజు రియంబర్స్ మెంట్**

- 2018–19 సంబంధించి రూ.1800 కోట్లు ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు
- చెల్లించడమే కాకుండా ఈ సంవత్సరానికి సంబంధించి 3 త్రైమాసికాలకు సంబంధించి ఫీజు రియింబర్స్ మెంట్‌కూడా చెల్లించాం:సీఎం
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల తల్లి అక్కౌంట్‌కే ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లిస్తాం:సీఎం
- ప్రతి త్రైమాసికం పూర్తైతన తర్వాత నేరుగా తల్లి అక్కౌంట్‌లోకే జమ:సీఎం
- గతంలో ఇంజినీరింగ్‌కు ఫీజు రియింబర్స్ మెంట్‌కింద ప్రభుత్వం రూ.35వేలు మాత్రమే ఇచ్చేదన్న అధికారులు
- ఇది పోను మిగిలిన డబ్బును కాలేజీలు తల్లిదండ్రులనుంచి వసూలు చేశాయన్న అధికారులు
- కాని, ఇప్పుడు ప్రభుత్వం పూర్తిస్థాయి ఫీజు రియంబర్స్‌మెంట్ కిందకాలేజీలకు ఇచ్చిందన్న అధికారులు
- తల్లిదండ్రులనుంచి అదనంగా వసూలుచేసిన ఈ డబ్బును తిరిగి విద్యార్థుల తల్లిదండ్రులకే ఇచ్చేయాలని ఆదేశాలు ఇచ్చామన్న అధికారులు
- దీనికి సంబంధించి 191 కాలేజీలకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని, ఆదేశాల సక్రమంగా అమలయ్యేలా చూడాలని  కలెక్టర్లకు ఆదేశాలు- లేకపోతే... కాలేజీలపై చర్యలు తీసుకుని, బ్లాక్ లిస్టులో పెడతామని స్పష్టీకరణ: